814) పాడి

ప॥ పిల్ల గ్రోవి పట్టమంటూ బెరరేచీనీ మా। గొల్లవారి పిల్ల గ్రోవి కోరో చల్లా॥

చ॥ పాడుమంటూ దండెమీటె బలుమారునుం దా। వేడుక నెవ్వెతెపాట వినవచ్చెనో।
వాడలో జల్లలమ్మే వనిత నింతే శ్రుతి। గూడినే బాడేటిచల్ల కోరో చల్లా॥

చ॥ చేరి నన్ను నాడుమంటా జెక్కు నొక్కని తా। గారవాన నెవ్వతాట గనివచ్చెనో।
మారుకు మారాడేటి మందవారము మేము। కోరికి నాడేటిచల్ల కోరో చల్లా॥

చ॥ కిన్నెర మీటుమంటా గెలసీని తన్ను। గిన్నెర మీట్ల నేది గిలిగించెనో।
కన్నుల కలికి వేంకటపతిపై వెట్టి। గొన్న కిన్నెరగుబ్బల కోరో చల్లా॥